పేదలపై విద్యుత్ బిల్లుల పిడుగు



భీమవరం: విద్యుత్‌శాఖ టెక్నికల్ డీఈకి వినతిపత్రం అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



వీరవాసరం: ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

- పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలి
- విద్యుత్ పోరుబాటకు విశేష స్పందన

భీమవరం: కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణం ఉపసంహరించుకోవాలంటూ వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో భీమవరంలో నిర్వహించిన విద్యుత్ పోరుబాటకు విశేషమైన స్పందన లభించింది. పార్టీ క్యాడర్‌తో పాటు పెద్ద సంఖ్యలో విద్యుత్ వినియోగదారులు ఆందోళన కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వంపై తమ అక్కసును వెళ్లగక్కారు. పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపుమేరకు శుక్రవారం భీమవరం త్రీటౌన్ ఏరియాలోని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మేడిది జాన్సన్ ఇంటివద్ద నుంచి కాలినడకన భారీ నిరసన ప్రదర్శనగా ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏరియాలోని విద్యుత్‌శాఖ ఎస్‌ఈ కార్యాలయానికి చేరుకుని ఆశాఖ టెక్నికల్ డీఈ ఎం జాన్సీకి వినతిపత్రం అందజేశారు. అనంతరం వైఎస్సార్ సీపీ మహిళావిభాగం జిల్లా అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి నాయకులు గాలికివదిలి విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలను మోసగించారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గతంలోను ఇచ్చిన హామీలను అమలు చేయలేదని గత ఆరునెలల్లోనే రూ. 15 వేల కోట్లు విద్యుత్ చార్జీలు పెంచడం దారుణమన్నారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ వేంద్ర వెంకటస్వామి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పేదల సంక్షేమానికి రూ.3 లక్షల కోట్లు ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా పంపిణీ చేయగా కూటమి నాయకులు మూడు రెట్లు అధనంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అబద్ధపు హామీలను అందలమెక్కి ఆరు నెలల కాలంగా ఒక్కరూపాయి కూడా సంక్షేమ పథకాలకు ఇవ్వక పోగా విద్యుత్ చార్జీలను విపరీతంగా పెంచడం ప్రభుత్వ దగాకోరు విధానాలకు నిదర్శనమని ధ్వజమెత్తారు. వైఎస్సార్‌సేవా దళ్ పూర్వపు ఉభయగోదావరి జిల్లాల అధ్యక్షుడు చినమిల్లి వెంకట్రాయుడు మాట్లాడుతూ కూటమి పార్టీలు అధికారం చేపట్టిన ఆరునెలల కాలంలో నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నా పట్టించుకోకుండా, విద్యుత్ చార్జీల పెంపుతో మరింత భారం వేయడం దారుణమన్నారు. సూపర్‌సిక్స్ పథకాల పేరుతో ఇచ్చిన హామీలను ఒక్కటీకూడా అమలు చేయకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందులు పాలుచేస్తున్నారన్నారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరూ గమనిస్తున్నారని తగిన సమయంలో బుద్ధిచెబుతారని హెచ్చరించారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మేడిది జాన్సన్ మాట్లాడుతూ పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోకుంటే ప్రజల పక్షాన వైఎస్సార్ సీపీ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. మోసపూరిత వాగ్దానాలతో అందలమెక్కిన కూటమి ప్రభుత్వం ఏరు దాటిన తర్వాత తెప్ప తగలబెట్టిన విధంగా ప్రజల సమస్యలను గాలికి వదిలి భారాలు వేయడమేగా లక్ష్యంగా పనిచేస్తోందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి కామన నాగేశ్వరరావు, భీమవరం ఎంపీపీ పేరిచర్ల విజయనర్సింహరాజు, జెడ్పీటీసీ కాండ్రేగుల నర్సింహరావు భీమవరం పట్టణం, వీరవాసరం, భీమవరం మండలాల పార్టీ అధ్యక్షుడు గాదిరాజు రామరాజు, చవ్వాకుల సత్యనారాయణ, జల్లా కొండయ్య, పార్టీ నాయకులు ఏఎస్ రాజు కోడే యుగంధర్, ఇంటి సత్యనారాయణ, బలే ఏసుబాబు, పాలవెల్లి మంగ, అల్లూరి రవిరాజు, పెనుమాల నర్సింహస్వామి, మానుకొండ ప్రదీప్, నేతల జ్ఞాన సుందరరాజు, వీరవల్లి శ్రీనివాసరావు, పంజా సురేష్, నాగరాజు గోపి తదితరులు పాల్గొన్నారు.

కదం తొక్కిన వైఎస్సార్ సీపీ శ్రేణులు

వీరవాసరం: ప్రజా సమస్యల పట్ల వైఎస్సార్ సీపీ నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చావ్వాకుల సత్యనారాయణ తెలిపారు. వైఎస్సార్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు వీరవాసరం మండలం నుంచి వైఎస్సార్ సీపీ శ్రేణులు శుక్రవారం భారీ ఎత్తున మోటార్ సైకిల్ ర్యాలీపై తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ ఒక వైఎస్సార్ సీపీ మాత్రమే అని తెలిపారు. కూటమి పార్టీ ఎన్నికల హామీలను తుంగలో తొక్కిందని దుయ్యబట్టారు. పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. మాజీ జెడ్పీటీసీ మానుకొండ ప్రదీప్ కుమార్, మాజీ వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నేతల జ్ఞాన సుందరరాజు, వీరవల్లి శ్రీనివాసరావు, ఎరక రాజు ఉమా శంకర్ రాజు, నాగరాజు వెంకట గోపాలకృష్ణంరాజు, చికెలే మంగతాయార, ప్రవీణ్, పంజా సురేష్, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వానికి ప్రజా షాక్ తప్పదు



ఆకివీడు: సబ్‌స్టేషన్ వద్ద ధర్నా చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఉండి నియోజకవర్గ కన్వీనర్ పీవీఎల్ నర్సింహరాజు



కాళ్ల: పోరుబాట కార్యక్రమానికి తరలి వెళుతున్న నాయకులు



పాలకోడేరు : పోరుబాటకు తరలి వెళుతున్న నాయకులు

వైఎస్సార్‌సీపీ ఉండి నియోజకవర్గ కన్వీనర్ పీవీఎల్ ఎద్దేవా

ఆకివీడు: అధికారం చేపట్టిన ఆరు నెలలకే కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేకతను తెచ్చుకుని, త్వరలోనే ప్రజలు ఇచ్చే షాక్‌లకు గురికాక తప్పదని వైఎస్సార్‌సీపీ ఉండి నియోజకవర్గ కన్వీనర్ పీవీఎల్ నర్సింహరాజు హెచ్చరించారు. విద్యుత్ చార్జీల పెంపుపై వైఎస్సార్‌సీపీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేశారు. తొలుత స్థానిక ప్రధాన సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి వీవీఎల్ నర్సింహరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యుత్ చార్జీలు తగ్గించాలని, ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ట్రాన్స్ ఏడీఈకి వినతి పత్రంను పీవీఎల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలు, మ్యేనిఫెస్టో, సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం, చంద్రబాబు చేతులెత్తేశారని ఆరోపించారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏదో ఒక రూపంలో పథకాలను ఇచ్చి ప్రజలను ఆర్థికంగా ఆదుకుందన్నారు. ఎన్నికల హామీలను, మ్యానిఫెస్టోనూ 95 శాతం అమలు చేసిన ఘనత వైఎస్సార్‌సీపీకే దక్కుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నంద్యాల సీతారామయ్య, అంబటి రమేష్, జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజులు మాట్లాడుతూ విద్యుత్ పోరుబాటతోనే చంద్రబాబు పతనం ఖాయమన్నారు. కార్యక్రమంలో ఉండి ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ నాయకులు పెన్మెత్స దుర్గా ప్రసాదరాజు, వేగేశ్న జయ రామకృష్ణంరాజు, పీవీ ఆర్కే ఆంజనేయరాజు, గనేశ్న రాంబాబు, పెన్మెత్స ప్రసాదరాజు, కొలుకులూరి ధర్మరాజు, మన్నే నాగరాజు, పాపారావు, రణస్థల మహంకాళి, గులిపల్లి అచ్చారావు, బడుగు బాలాజీ, పళ్లెం అరుణకుమారి, మోరా జ్యోతి, గాలి సామ్రాజ్యం, పుప్పాల పండు, వంగా జ్యోత్స్న మన్నే లలితాదేవి, నిమ్మల నాగు, పడాల శ్రీనివాసరెడ్డి, దొడ్డి జగదీష్, గేదల అప్పారావు, ఎండీ ఆలీ, జక్కీ, మంతెన సునిల్‌వర్మ, గుండా సుందర రామనాయుడు, జి.ధనరాజు, ఎస్‌కే ఆరీఫ్ ఎస్కే హుస్సేన్, మెంటే లక్ష్మణరావు, కుర్రెళ్ల పోలు, హనుమంతు మధు, కత్తుల శ్రీను, పాల్గొన్నారు.

ప్రజలపై కరెంటు చార్జీల పిడుగు

కాళ్ల: కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలపై కరెంటు చార్జీల భారం మోపడంతో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఉండి నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీఎల్ నరసింహరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాళ్ల, ఉండి, మండలాల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పోరుబాటకు తరలిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

పాలకోడేరు: కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ చార్జీలు పెంచడంతో వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ పిలుపు మేరకు పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్‌తో ఆకివీడులోని సబ్‌స్టేషన్ వద్ద ధర్నాలో పాల్గొనడానికి పాలకోడేరు నుంచి కార్యకర్తలు ర్యాలీగా తరలి వెళ్లారు. గుండు నాగేశ్వరరావు, బొక్క రాంబాబు, కొండేటి లాజరు మాట్లాడారు. కార్యక్రమంలో చెల్లబోయిన పాపారావు, గుండు నాగేశ్వరరావు, బొక్క రాంబాబు, పాలా రాధాకృష్ణ, గంటుపల్లి వెంకన్న, పెనుమత్స ప్రసాదరాజు, అధిక సంఖ్యలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

సాగునీటి సమస్యలను పరిష్కరించాలి



మెంటేపూడిలో పంటకాలువలో చెత్తను పరిశీలిస్తున్న ఆకుల లీలా కృష్ణమూర్తి

వీరవాసరం: రైతు సమస్యలపై తక్షణం స్పందించి చర్యలు తీసుకుంటామని డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు ఆకుల లీలా కృష్ణమూర్తి తెలిపారు. వీరవాసరం పశ్చిమ కాలువ ప్రాంతాల్లో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరిగేషన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బసవ సత్యనారాయణ, ఇరిగేషన్ అసిస్టెంట్ రబ్బాని, డెల్టా లస్కర్ శివ కుమార్‌లతో పర్యటించి రైతుల సాగునీటి సమస్యలను తెలుసుకున్నారు. మెంటేపూడిలో ఉన్న డ్యాం నెంబర్ 3 వద్ద చెత్త, చెదారాలను తొలగించి సకాలంలో రైతులకు సాగునీరు అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జవ్వాది బాలాజీ, పలువురు రైతులు పాల్గొన్నారు.

నేడు ఎంపీడీఓ కార్యాలయంలో ప్లేస్‌మెంట్ డ్రైవ్

భీమవరం: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, నేషనల్ కెరీర్ సర్వీస్ ఆధ్వర్యంలో శనివారం భీమవరం ఎంపీడీఓ కార్యాలయంలో ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.లోక్‌మాన్ తెలిపారు. ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో అపోలో ఫార్మసీ, మెడ్ ప్లస్, గోదావరి అర్బన్ బ్యాంక్, టీం లీజ్ వంటి సంస్థలు పాల్గొంటాయని 18–35 ఏళ్లు కలిగిన స్త్రీ, పురుషులు పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని లోక్‌మాన్ తెలిపారు.

కోస్టల్ బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోండి

భీమవరం: కోస్టల్ లోకల్ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని భీమవరం శాఖ మేనేజర్ సుధాకర్ అన్నారు. బ్యాంక్ స్థాపించి 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం సిల్వర్ జూబ్లీ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ చిన్నబ్యాంక్‌గా ఏర్పడిన కోస్టల్ బ్యాంక్ సుస్థిరమైన బ్యాంక్‌గా ఎదిగిందన్నారు. వినియోగదారుల ఆకాంక్షకు అనుగుణంగా తమ బ్యాంక్ పనిచేస్తుందన్నారు. ముందుగా బ్యాంక్ వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం 4కె వాక్‌థాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది ఫణికుమార్, దుర్గా పావని, వెంకట్ బాబు, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు స్కిల్‌ను పెంపొందించుకోవాలి



కె.ఎల్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ జి.పార్థసారధి వర్మను సత్కరిస్తున్న దృశ్యం

భీమవరం: పూర్వం విద్యార్థులు సాధించిన విజయాలు ఆయా విద్యా సంస్థల ప్రగతికి చిహ్నాలుగా నిలుస్తాయని కె.ఎల్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ జి.పార్థసారధి వర్మ అన్నారు. భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం 1999 బ్యాచ్ విద్యార్థులు 25వ వసంతాల వేడుకను శుక్రవారం నిర్వహించిన సందర్భంగా కార్యక్రమంలో పాల్గొని వర్మ మాట్లాడారు. అనంతరం వర్మను సత్కరించారు. కళాశాల డైరక్టర్ ఎం.జగపతిరాజు, ప్రిన్సిపాల్ కె.వి. మురళీకృష్ణంరాజు, జి.వి.పద్మరాజు, కె.సురేష్‌బాబు, బి.హెచ్‌వీఎన్ లక్ష్మి, పాల్గొన్నారు.

మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

భీమవరం: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ భీమవరం నియోజకవర్గ ఇన్‌చార్జి అంకెం సీతారాం అన్నారు. భీమవరంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి తీవ్ర సంతాపం ప్రకటించారు.

మచ్చలేని మహనీయుడు మన్మోహన్

ఆకివీడు: మచ్చలేని మహనీయుడు స్వర్గీయ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని ఉండి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ పీవీఎల్ నర్సింహరాజు కొనియాడారు. స్థానిక వైఎస్సార్ సెంటర్‌లో శుక్రవారం మన్మోహన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భీమవరం అర్బన్: మండలంలోని రాయలం విద్యుత్ ఉపకేంద్ర పరిధిలో హైటెన్షన్ విద్యుత్ వైర్లపై చెట్లు, కొమ్మలు తొలగించుట, క్రొత్త బ్రేకర్ ఏర్పాటు నిమిత్తం శనివారం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్ కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్. వెంకటేశ్వరరావు శుక్రవారం తెలిపారు. రాయలం, బులుసుమూడి, డీఎన్ఆర్ కళాశాల రోడ్, బీసీ కాలనీ, లెక్చరర్ వీధి, రామలక్ష్మి నగర్, గొల్లవానితిప్ప రోడ్డు, ప్రకాష్ నగర్, గొర్లమూడి, కొమరాడ, డేగాపురం, అనాకోడేరు, తుమ్మ గొప్పు, ఈలంపూడి గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

3న నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

ఉండి: జిల్లా నాయీబ్రాహ్మణ జేఏసీ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం జనవరి మూడో తేదీన భీమవరంలో జరుగుతుందని జేఏసీ కన్వీనర్ పట్నాల గణపతి, కార్యదర్శి తుంపాల శ్రీనివాస్ చెప్పారు. జేఏసీ ముఖ్య నేతల సమావేశం శుక్రవారం స్థానిక సంఘ అన్నమయ్య భవనంలో నిర్వహించారు. గణపతి మాట్లాడుతూ నాయీబ్రాహ్మణ, మంగళవాద్య కళాకారులు, క్షౌర వృత్తిదారులు, ఉద్యోగ సంఘాల సంయుక్తంగా జేఏసీగా ఏర్పడ్డారని చెప్పారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర కార్యదర్శి మల్లువలస సత్యనారాయణ, వి.కృష్ణ, మల్లువలస అప్పారావు, ముత్యాలపల్లి రాంబాబు, రవీంద్రనాథ్, పొట్నూరి సురేష్, బంగారు రావు పాల్గొన్నారు.

ఎక్సైజ్ అధికారుల దాడి

పాలకోడేరు: భీమవరం ప్రోహిబిషన్, ఎక్సైజ్ సిబ్బందికి అందిన సమాచారం మేరకు శుక్రవారం మండలంలోని గరగపర్రులో దాడులు నిర్వహించి, ఉప్పలపాటి వీరన్న అనే వ్యక్తి వద్ద పది మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. వీరన్నను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ కె.బలరామరాజు తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైనా బెల్ట్‌షాపుల గురించి సమాచారం ఉన్నట్లయితే భీమవరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ నంబర్ 9440902439కు తెలియజేయాలని ప్రజలను కోరారు. ఈ దాడుల్లో ఎస్సైలు పీవీవీఎస్ ఉమామహేశ్వరరావు, పి.సునీల్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

భీమవరం: రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందినట్లు భీమవరం వన్‌టౌన్ ఎస్‌ఐ ఎస్‌వీవీ కృష్ణాజీ శుక్రవారం చెప్పారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పాలకొల్లు సాయిరామ్ పేటలో నివాసముంటున్న పొట్నూరి సత్యశ్రీనివాస్ భీమవరం పట్టణంలోని ఒక కంపెనీలో మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 26వ తేదిన పాలకొల్లు నుంచి మోటారుసైకిల్‌పై భీమవరం వస్తుండగా చినరంగనిపాలెం రోడ్డు వద్దకు వచ్చేసరికి మోటారుసైకిల్ అదుపుతప్పి పడిపోవడంతో సత్య శ్రీనివాస్ తలకు గాయమైంది. వెంటనే 108 వాహనంలో భీమవరం ప్రభుత్వాసుపత్రిలో చికిత్సకు చేర్పించగా మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడని మృతుడి బంధువు పి. వెంకటరమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ కృష్ణాజీ చెప్పారు.

ఇరువర్గాలపై కొట్లాట కేసు నమోదు

ఉండి: మండలంలోని అర్తమూరువోని ఇవాంజికల్ చర్చి వద్ద ఇరువర్గాల కొట్లాటకు సంబంధించి రెండు వేర్వేరు కేసులు నమోదు చేసినట్లు ఎస్సై శుక్రవారం చెప్పారు. భీమవరం ఆసుపత్రి నుంచి బాధితులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

గాయపడ్డ వ్యక్తికి లయన్స్ సహాయం

ఉండి : స్థానికంగా తాపీ పని చేస్తూ ప్రమాదవశాత్తూ భవనంపై నుంచి పడి రెండు కాళ్లకు తీవ్ర గాయమై, వైద్యం పొందుతున్న మాన్యం నర్సింహమూర్తికి స్థానిక లయన్స్ క్లబ్ నిత్యవసర వస్తువులు, రూ.2500 నగదు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు సత్తి బ్రహ్మారెడ్డి, ఉపాధ్యక్షుడు గాదిరాజు రంగరాజు, మానవతా సభ్యుడు మాన్యం వాసు, దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

సమ్మె ఒప్పందాలు అమలు చేయాలి



ధర్నాలో మాట్లాడుతున్న సీఐటీయూ ఉపాధ్యక్షుడు బి.వాసుదేవరావు

భీమవరం: మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులకు నూతన పీఆర్సీ ప్రకటించి సమ్మె ఒప్పందాలు అమలు చేయాలని సీఐటీయూ ఉపాధ్యక్షుడు బి.వాసుదేవరావు డిమాండ్ చేశారు. శుక్రవారం భీమవరంలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ గత డిసెంబర్‌లో మున్సిపల్ కార్మికుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను నేటికి అమలు చేయలేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పీఆర్సీని ప్రకటించాలని ఆయన కోరారు. సమ్మె ఒప్పందాలను అమలు చేయకపోతే త్వరలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్ యూనియన్ నాయకులు నీలాపు రాజు, మాడుగుల రత్నం, ఆశీర్వాదం, నీలాపు అప్పన్న, వెలుదుర్తి దుర్గారావు, జి.రమణమ్మ, ఇమ్మానియేలు పాల్గొన్నారు.

అధ్యాపకులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి



మార్గదర్శన్ వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న పి.వెంకటేశ్వరరావు

భీమవరం: మార్గదర్శన్ వర్క్‌షాప్ ద్వారా అధ్యాపకులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చునని మార్గదర్శన్ పథకం కోఆర్డినేటర్, ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం భీమవరం డీఎన్నార్ కళాశాలలో ఏర్పాటు చేసిన మార్గదర్శన్ వర్క్‌షాపులో ఆయన మాట్లాడారు. అధ్యాపకులు నైపుణ్యాలను పెంపొందించుకుంటే ఆయా కళాశాలలకు నాక్ గుర్తింపుతో పాటు ఎన్ఐఆర్ఎఫ్ సంస్థ నుంచి మంచి ర్యాకింగ్ సాధించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ గాదిరాజు సత్యనారాయణరాజు (బాబు), ఉపాధ్యక్షుడు గోకరాజు పాండురంగరాజు, ఏఓ పి.రామకృష్ణంరాజు, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సీహెచ్ జె.సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

బేడ బుడగ జంగాలకు సముచిత స్థానం కల్పించాలి



ఎస్సీ వర్గీకరణ చైర్మన్ రాజీవ్ రంజాన్‌కు వినతిపత్రం అందజేస్తున్న వెంకటేశ్వరరావు

పాలకోడేరు: ఎస్సీ వర్గీకరణలో అట్టడుగున ఉన్న తమ కులానికి సముచిత స్థానం కల్పించాలని రాష్ట్ర బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి పశ్చిమగోదావరి జిల్లా శాఖ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఎస్సీ వర్గీకరణ చైర్మన్ రాజీవ్ రంజాన్ మిశ్రాకు జిల్లా శాఖ అధ్యక్షుడు ఇంగువ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ప్రసాదం ఏడుకొండలు శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. భారత రాజ్యాంగంలో 59 ఎస్సీ కులాల వర్గీకరణలో తమ కులాన్ని సీరియల్ నెంబర్ తొమ్మిదిలో చేర్చారని అప్పట్నుంచి పిల్లలకు, అవసరమైన వారికి ఆర్డీఓ నుంచి కుల ధ్రువీకరణ పత్రాలు తీసుకునేవారమని వివరించారు. అయితే సర్టిఫికెట్ల జారీని ఆర్డీవో పరిధి నుంచి ఎమ్మార్వో పరిధికి మార్చారన్నారు. 2008లో బోగస్ ధ్రువీకరణ పత్రాలు తీసుకుంటున్నారంటూ సర్టిఫికెట్ల జారీని నిలుపుదల చేశారు. అప్పటి నుంచి తమ పిల్లలు చదువు సాగక, ఉద్యోగాలు పొందలేక, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందక చాలా ఇబ్బందులు పడుతున్నామని వారు పేర్కొన్నారు.

నేడు జాబ్ మేళా

ఆకివీడు: మండలంలోని దుంపగడపలో వీవీ గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 28వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె.సుజాత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అపోలో ఫార్మసీ లిమిటెడ్, ముత్తూట్ మైక్రో ఫైనాన్స్ కంపెనీల్లో వివిధ పోస్టుల భర్తీ చేపడుతున్నారన్నారు. 18–35 సంవత్సరాల వయస్సు కలిగి ఉండి, అభ్యర్థులు తమ బయోడేటాను అర్హతల ధ్రువ పత్రాలను తీసుకురావాలన్నారు.

విద్యకు ప్రాధాన్యత ఇస్తే ఉజ్వల భవిష్యత్ మీదే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం : విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో అద్భుతమైన ఉపాధ్యాయులుగా రాణించేందుకు డిఎస్సీ ఉచిత శిక్షణ తరగతులు సువర్ణ అవకాశమని, గొప్ప వేదిక అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం జీటీపీ మహిళ కళాశాలలో వెనుకబడిన తరగతుల అధ్యయన కేంద్రం వారిచే ఏర్పాటు చేసిన మెగా డీఎస్సీ ఉచిత శిక్షణ తరగతులను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించి మాట్లాడారు. విద్యకు ప్రాధాన్యత ఇస్తే ఉజ్వల భవిష్యత్ మీదే అని, మీరు చదువుకుంటే మీకు ఉద్యోగ అవకాశాలు కల్పించే బాధ్యత మాదే అని తెలిపారు. గ్రంథాలయాలను పుస్తకాలను అధ్యయనం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేజీఆర్‌ఎల్ కళాశాల కార్యదర్శి మెంటే మనోహర్, జాయింట్ సెక్రటరీ అరేటీ ప్రకాష్, కోశాధికారి గన్నాబత్తుల శ్రీనివాస్, జిల్లా వెనుకబడిన శిక్షణ తరగతుల అధికారి జీవీఆర్ఎస్ గణపతి రావు, అసిస్టెంట్ ఆఫీసర్ కే వెంకటేశ్వరావు, కళాశాల డైరెక్టర్ తోట శ్రీరామూర్తి, కళాశాల ప్రిన్సిపాల్ ఎ. ధనలక్ష్మి, జే జోహన్న, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ కవల నాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ సతీష్, గంగాధరరావు, వినోద్ రావు, ఎస్ కే ఉషా, ఎస్ నాగేశ్వరరావు, కారుమూరి సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

కష్టపడే వారికే వైఎస్సార్‌సీపీలో గుర్తింపు


ప్రసాదరాజు


జయ రామకృష్ణంరాజు


రమేష్


సీతారామయ్య


ఆంజనేయరాజు


రాంబాబు

కాళ్ల: పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి గుర్తింపు లభిస్తుందని మరోసారి వైఎస్సార్‌సీపీ నిరూపించింది. అంతే కాకుండా జిల్లా పదవుల్లో కాళ్ల మండలానికి ప్రత్యేక స్థానం ఇచ్చారు. పార్టీ అభివృద్ధి కోసం నాయకులను కార్యకర్తలను కలుపుకుని వెళుతూ కష్టపడి పని చేసిన కాళ్ల మండలానికి చెందిన ప్రసాద్ రాజు, జయ రామకృష్ణంరాజులకు ప్రత్యేక స్థానం కల్పించారు. జిల్లా వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షుడిగా మండలంలోని కలవపూడి గ్రామానికి చెందిన పెనుమత్స దుర్గాప్రసాద్ రాజుకు స్థానం లభించింది. అదే విధంగా పార్టీ జిల్లా ట్రెజరర్‌గా పెదఅమిరం గ్రామానికి చెందిన వేగేశ్న జయ రామకృష్ణంరాజు ఎన్నికయ్యారు.

వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల కమిటీ అధ్యక్షులు వీరే

ఆకివీడు: పార్టీకి అంకిత భావంతో పని చేస్తున్న కార్యకర్తలు, నాయకులకు వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ అండగానే ఉంటుందనటానికి గురువారం పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రకటించిన కమిటీ సారథులే నిదర్శనం. వైఎస్సార్‌సీపీ ఆకివీడు పట్టణ కమిటీ అధ్యక్ష పదవి రెండోసారి అంబటి రమేష్‌ను వరించింది. మండల కమిటీ అధ్యక్షుడిగా నంద్యాల సీతారామయ్యను నియమించారు. ఉండి మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడిగా పెన్మెత్స వెంకట రామకృష్ణ ఆంజనేయరాజు, కాళ్ల మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడిగా రెండోసారి గణేశ్న నాగ వెంకట శ్రీరామ సత్య స్వామి నాయుడు (రాంబాబు)ను వరించింది. పాలకోడేరు మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడిగా పాలా రాంబాబును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అదే విధంగా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా పెన్మెత్స దుర్గా ప్రసాదరాజు (కలవపూడి), కోశాధికారిగా వేగేశ్న జయ రామకృష్ణంరాజు (పెద అమిరం), ఆర్గనైజింగ్ కార్యదర్శిగా గుండా సుందర రామనాయుడు (ఆకివీడు), సెక్రటరీ యాక్టివిటీగా సీహెచ్ పాపారావు (గొరగనమూడి), ఆదాడ నర్సింహారా వు (పాలకోడేరు), అధికార ప్రతినిధిగా గొర్రి ముచ్చు సుందర్‌కుమార్ (ఉండి) లను నియమించారు.

బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

ఆకివీడు: భీమవరంలో జనవరి 3వ తేదీన జరిగే సీపీఎం జిల్లా మహాసభ వేదిక నుంచి కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించేందుకు శంఖారావం పూరించనున్నట్లు ఆకివీడు ఏరియా కమిటీ కార్యదర్శి కె.తవిటినాయుడు చెప్పారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం బహిరంగ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరునెలల్లోనే కూటమి ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా ప్రజలపై మోయలేని భారాలను వేస్తూ ప్రజా వ్యతిరేకతను తెచ్చుకుందన్నారు. తమ్మిశెట్టి కృష్ణ, బొర్రా శ్రీను, బొర్రా సత్యనారాయణ, ఎన్.సత్యనారాయణ, బీ.అప్పలనాయుడు పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసరాల పంపిణీ

కాళ్ల: మండలంలోని కోపెల్ల గ్రామంలో 150 మంది పేదలకు నిత్యావసర సరకులను శుక్రవారం పంపిణీ చేశారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ ఎంఆర్ రాజు చేతుల మీదుగా ఈ కార్యక్రమం చేపట్టారు. దంతులూరి జగన్నాథరాజు సత్రం కార్య నిర్వహణాధికారి సత్యనారాయణరాజు, పాల్గొన్నారు.